# బలి పశువులు


అయ్యగారి శ్రీనివాసరావు





**పసిబిడ్డ గుక్క పెట్టి ఏడ్చిన ఏడుపుతో ఆ యిల్లు మారుమోగిపోయింది. అంతవరకూ ప్రశాంతంగా నిద్రపోతున్న ఆ పసి, కందు గొంతు నుండి ఒక్కసారిగా ఏడుపు రావడంతో ముందుగా తేరుకున్న తల్లి పరుగు పరుగున వెళ్ళి బిడ్డను హృదయానికి హత్తుకుంది. లాలించింది. బుజ్జగించింది. ఏంచేసినా ఆ బిడ్డ ఆక్రందన ఆగలేదు.**

ఆ ఏడుపును అర్థం చేసుకునే జ్ఞానం వుంటే ఎన్నో అర్థాలు స్ఫురిస్తాయి. అందులో భాగంగానే "నేను చేసిన తప్పేంటి?" అని పసిపాప నిలదీసి అడిగినట్లనిపించింది. ఆ తల్లికి అంతకంతకూ పెరిగే ఏడుపు స్థాయి తండ్రి సారథికి "నోరున్న మీ అందరికీ నేను బలిపశువులా అనువుగా దొరికానన్న మాట" అన్నట్టు నిష్ఠూరంగా అనిపించింది. తల్లిదండ్రులు ఆ బిడ్డ ఏడుపుని అర్థం చేసుకున్నారా క్షణాన. కారణం అక్కడున్నది వారిద్దరే! ఆ భావం కలిగిన వెంటనే వారి మనసులు సిగ్గుతో చితికిపోయాయి.



మధ్యతరగతి కుటుంబాలలో పుట్టిన నేరానికి, చేతకానితనాన్ని ఇతరులమీద, తమకంటే బలహీనులమీద ప్రదర్శించే వారి చేతలు వారికే అసహ్యమేసింది. అయినా అతడేమీ అనలేక మౌనంగా ఊరుకుండిపోయాడు. తల్లిగా ఆమె చెయ్యవలసిందేదీ ప్రత్యేకంగా లేకపోయింది. బిడ్డకు పాలివ్వడమొక్కటి తప్ప.

స్తన్యాన్ని గ్రోలుతూ అందులోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్న ఆ బిడ్డ అంతకుముందు జరిగిన సంఘటన మరచిపోయింది. కాని అక్కడున్న పెద్దలు మాత్రం అంతకుముందు జరిగిన ఆ సంఘటనని తలచుకుని ఎవరికి వారే సిగ్గుతో తలలు వంచుకున్నారు. వారి కళ్ళముందు జరిగిన సంఘటన కదలాడుతూనే వుంది.

★ ★ ★

ఆఫీసు నుండి వస్తూనే బట్టలైనా మార్చుకోకుండా అలాగే కుర్చీలో వాలిపోయాడు సారథి. భార్య కాఫీ తెచ్చినా 'అక్కడపెట్టు' అన్నాడే తప్ప చూడనైనాలేదు. భర్త మానసిక స్థితిని అర్థంచేసుకుని, ఏమో అడగడానికి హసించని ఆ ఇల్లాలు కాఫీ కప్పు అక్కడ పెట్టి మౌనంగా వెళ్ళిపోయింది లోపలికి.

వాలుకుర్చీలోని సారథి కళ్ళమీద మోచేతిని అడ్డుపెట్టుకుని కళ్ళు మూసుకున్నాడు. కళ్ళు మూసుకున్నాడే గాని అతడి హృదయం మాత్రం అంతా అశాంతిగావుంది. ఎంతమరచిపోదామన్నా ఆ సంఘటన మరీమరీ గుర్తొస్తూనేవుంది.

"ఎంత ఆఫీసరైతే మాత్రం ఇవతలివాడు కూడా మనిషే" అనే కనీస జ్ఞానం కూడా లేకుండా ఎంతలేసి మాటలన్నాడు. అసలు తను చేసినదాంట్లో ఏ పొరపాటు లేకపోయినా ఉత్తపుణ్యానికే తిట్టాడు. అయినా కింద వుద్యోగుల్ని చూస్తే వాళ్ళకి లోకువే అనుకుంటూ సారథి హృదయం ఆక్రోశిస్తోంది.

★ ★ ★

"సార్ రమ్మంటున్నారండీ" అన్న అటెండర్ పిలుపుతో పనిచేసుకుంటున్న సారథి తలెత్తి చూశాడు. ఆ పిలుపు తనకే అని నిర్ధారించుకున్నాక గుండెల్లో గుబులు పెరిగింది. సాధారణంగా ఆఫీసరు ఎవర్నీ పిలవడు. ఒక వేళ పిలిస్తే మాత్రం ఆ రోజు ఎవరికో మూడిందన్న మాటే. అందుకే అతడి గుబులు.

"జరిగేది జరగకమానదులే అని ధైర్యం తెచ్చుకుని నెమ్మదిగాలేచి ఆఫీసరు రూమ్ వైపు నడిచాడు. నెమ్మదిగా స్వింగ్‌డోర్ లోపలికివెళ్ళి వెళ్ళగానే ఉరుములేని పిడుగుపడినట్లైంది సారథిమీద.

కుర్చీలో కూర్చోకుండా బోనులో పులిలా అటూ ఇటూ తిరుగుతున్న ఆఫీసరు ముఖం చూసి తీరవలసిందేకాని వర్ణించడానికి వీలు



భార్యకో చెడ్డ అలవాటుందోయ్! ప్రతిరోజూ ఉదయాన్నే మూడు నాలుగు గంటల ప్రాంతంలో మిద్దె మీదకు ఎక్కి నిల్చుంటుంది..." స్నేహితుడితో వాపోయాడు రాజు.

"...ఇంతకూ ఆమె ఏం చేస్తుందక్కడ?" అడిగాడు స్నేహితుడు.

"నా కోసం ఎదురు చూస్తుంది" విసుక్కున్నాడు రాజు.

—పి. గోపి, ఎర్రమైలారం.

లేదు. ఒక్కమాటలో వర్ణించాలంటే ఆకలిగొన్న పులిలా వున్నాడు. అంతవరకూ ఉగ్గబెట్టుకున్నాడ్డులావుంది. అతడు లోపలికి వెళ్ళగానే అగ్గిమీద గుగ్గిలం అయిపోయాడు. కూర్చోమనైనాలేకుండా, కనీసం ఉపోద్ఘాతం కూడా లేకుండానే...

"నీకు లెక్కలెవడునేర్పాడయ్యా?" అడిగాడు కోపంగా దానికేం సమాధానం చెప్పాలో అసలా ప్రశ్న ఎందుకుదయించిందో అర్థంకాక అర్థంచేసుకునే ప్రయత్నంలో మౌనంగా వుండి పోయాడు సారథి. ఆ మౌనం చూసి మరింత మండిపోతూ ఏం మాట్లాడవ్! నీకు లెక్కలు చెప్పిన మేస్టరెవడయ్యా! తెలుగుమేస్టరా?" అన్నాడు. అంతలోనే మరేదో గుర్తొచ్చినవాడిలా

అసలునువ్వు టెన్త్ క్లాసయినా పాసయ్యావా? అని మరోచురకవేశాడు. అయితే అదీ సమాధానం చెప్పలేని, అసలు సమాదానమేలేని ప్రశ్న కాబట్టి ఏమీ అనలేక పోయాడు



ఒరేయ్...! కృష్ణా... మన దేశం మిగతా దేశాలకన్నా ఆర్థిక ప్రగతిని సాధించాలంటే మనమంతా ఏం చేయాలా?

"అడిగింది టీచర్"

మేం ప్రతినెలా చెల్లించే ఫీజుని మీలాంటి వాళ్ళు ప్రభుత్వానికి చెల్లిస్తే త్వరలోనే మిగతా దేశాలకన్నా మనదేశం ఆర్థిక ప్రగతిని సాధిస్తుంది టీచర్...!" చెప్పాడు ప్రైవేట్ స్కూల్లో చదివే విద్యార్థి.

ఎం.విజయపాల్ రెడ్డి, జగ్గయ్యపేట.

సారథి. అలాగని ఏమీ మాట్లాడక పోతే మరింత మండిపడతాడని ధైర్యం కూడదీసుకొని

"ఏం జరిగింది సార్" అన్నాడు.

"ఏం జరిగిందండీ" అని నన్నడుగుతున్నావ్ నా శ్రాద్ధమైంది. అయినా నిన్ను కాదయ్యా నీకు ఉద్యోగం ఇచ్చాడు చూడు. వాడిననాలి. వాడసలు బుద్ధీజ్ఞానం ఉన్నవ్వాడేనా...! అంటూ ఇంకేదో అనబోతున్నవాడల్లా,, బిసుకుపోయి నిలబడ్డ సారథిని చూసి ఆగాడు.

సారథిక మాత్రం అతడెందుకలా అంటున్నాడో అర్థం కాలేదు. అర్థం చేసుకోవడానికి ప్రయత్నించేలోగానే మళ్ళీ మొదలెట్టాడు ఆఫీసరు.

"ఏం టలా చూస్తున్నావ్? చిల్లంగి పెట్టేవాడిలాగ కలపడాలు తీసేవేయడాలు కూడా చేతకాదు గాని మాటంటే మాత్రం పౌరుషం తన్నుకొచ్చింది లావుంది. అవున్లే పౌరుషం రాదూ మరి తేరగా వేలకువేలు జీతాలొస్తుంటే అలాగే ఉంటుంది" అన్నాడు.

అంతవరకూ భరించిన సారథి మరి భరించలేని వాడిలా ఏమైతే అయిందని తనేం తప్పూ చేసాడో లేదో నిర్థారణ చేసుకోకుండానే "సారీ సార్!" అంటూనే అసలు ఏం జరిగిందో తెలీదుసార్! అన్నాడు. ఆ మాటకి ఆఫీసరు.

"ఇంకా ఏం జరగాలయ్యా! ఇటుచూడు ఇది కూడికేనా? ఏడూ రెండూ కలిస్తే మూడా? కళ్ళు పెట్టుకునే పని చేస్తున్నావా? ఇలా అయితే కంపెనీ మూడు రోజుల్లో మూసెయ్యాలి" అరుస్తున్నట్లే అన్నాడు. టేబిల్ మీద ఫైలు తీసి చూపిస్తూ.

అప్పుడర్థమైంది సారథికి ఆఫీసరు ఆగ్రహానికి కారణం. ఇందాక తనకింద గుమాస్తా అంకె వేసినపుడు ఒకటికి మీద చిన్న గీత అడ్డుగా పడడంవలన అది ఏడులా కనబడుతోంది. అది చూసినతనకీ మొదట అదే డేట్ ఏర్పడింది. కాని సాటి గుమాస్తా కాబట్టి ఏమనకుండా దాన్నసలు పట్టించు కోలేదు తను. కాని అదే ఆఫీసరు చేత తనకి తిట్లు కాయించడానికి కారణమౌతుందని ఊహించలేదు. అప్పటికే అది ఒకటా ఏడా అని తను వెరిఫై చేస్తే ఒకటనే తేలదంతో కలపడం (కూడిక) చేసాడు తను. కాని అంత ఓపిక ఆఫీసరుకుండదు. కదా? అందుకే అలా అరిచాడని అర్థమైంది. కాని ఆ విషయం చెబితే మరింత మండి పడతాడనిపించి

"సారీ సార్" సరిచేసి తెస్తాను అని తప్పు తన మీద వేసుకుని మరినాలుగు చీవాట్లు తిని బయట పడ్డాడు బతుకుజీవుడా?" అనుకుంటూ.

సారథికి ఆఫీసరు మీద పీకల దాకా కోపం వచ్చింది అయినా అణగదొక్కుకుని అది సరిచేసి మళ్ళీ ఆఫీసరు దగ్గర కెళ్ళాడు. అప్పటికి

ఆఫీసర్ కొంచెం చల్లబడ్డాడు. దాంతో సారథి తాను చెప్పాలనుకున్న సంగతి చెప్పాడు. ఆ మాటలు విన్న ఆఫీసర్...

అఘోరించావ్. అంకెలు కూడా సరిగా రాయడం కూడా రాదన్న మాట. అయినా జీతం తీసుకుంటున్నందుకు పనిమీద కాస్త శ్రద్ధ చూపించాలి. లేకపోతే మనిషికీ పశువుకీ తేడా ఏమిటి?'' అని మళ్ళీ నాలుగు దులిపేశాడు. "అసలు విషయం చేస్తే కనికరిస్తాడని ఆశపడ్డ సారథి మరింత బాధపడ్డాడు. అనవసరంగా ఎవరో చేసిన తప్పుని తను శిక్ష అనుభవించాడు. అలా బాధపడుతున్నంతలోనే

"ఇంకవెళ్ళొచ్చు'' అన్నాడు విసుక్కుంటూ. అదే అదుననుకుని వెనక్కి తిరిగొచ్చాడు సారథి. తన సీట్లో కొచ్చినా బాధతగ్గలేదు. అయినా అంతచిన్న విషయానికి అంత లేసి మాటలు అనవల్సిన అవసరం ఏమిటో అర్థం కాలేదు. ఇంటికొచ్చి ఆలోచించినా ఎప్పటికీ అర్థం కాలేదు.

కానీ సారథికి ఎప్పటికీ తెలియని ఆ విషయం ఏమిటంటే. సదరు ఆఫీసరుగారి భార్య అతడ్ని లక్షల కట్నం ఇచ్చికొనుక్కుంది. అదే అధికారంతో అతడ్ని పురుగుకన్నా హీనంగా చూస్తుంది. అందులో భాగంగానే ఈ రోజు ఆఫీసుకు బయలుదేరే ముందు కోపంతో ఎన్నో మాటలంది. తిట్టింది. కాని భార్య ముందు నోరెత్తలేని అతడు ఆ కోపాన్ని, కసిని తన మీద చూపాడని పాపం సారథికి తెలియదు.

"ఏమండి!'' అన్నాడు టూకీగా అతడి మాటలో చికాకు ధ్వనిస్తోంది.

"ఇంట్లో కాఫీపొడి అయిపోయిందండి. అలా వీధిలోకి కెళ్ళేటప్పుడు మరచిపోకుండా తెండి '' అంది. ఆ మాట పూర్తయిందో లేదో గాని.

"వెధవ కొంప దిక్కుమాలిన కొంప. ఎప్పుడూ లేదో లేదో అనే గోలే, ఏం? కాఫీ లేకపోతే ప్రాణాలు పోతాయా? అయినా ఏం చేస్తున్నానీ కానీ అంతా. నెల్లాళ్ళకని అరకేజీ కాఫీ పొట్లాం తెస్తే కూచుని గుండబుక్కేస్తున్నావా?'' అన్నాడు విసురుగా. అంత చిరాకుగా అతడు జవాబిచ్చినా సౌమ్యంగానే అందామె.

"నన్నేం చెయ్యమంటారండీ! ఈనెలలో చుట్టాలొచ్చారు కదా! ఎక్కువవదూ?'' అంది నెమ్మదిగా ఆ మాటకి మరింత రెచ్చిపోతూ.

"చుట్టాలకేం. తేరగా మేపేవాడుంటే వస్తూనే ఉంటారు. తెచ్చిపోసే వాడికి తెలుస్తుంది కష్టం. అది అర్థం చేసుకోరు. కాఫీ పేకెట్టు తేను నీ ఇష్టం వచ్చినట్టు చేసుకో'' అంటూ తన మనసులో ఆఫీసరు మీదున్న కసినంతా తీరేవరకూ తిట్టాడు.

ఆ చుట్టాలు ఆమె తరఫువారు కావడంతో సారథి భార్యకి రోషం వచ్చింది. అంతవరకూ




ఆఫీసర్: పూర్వజన్మపై నీకు నమ్మకముందా?
సేవకుడు: ఉంది సార్ !...
ఆఫీసర్: గుడ్ !... అందుకేనన్నమాట. మీ తాతయ్య చనిపోయాడని నీవు సెలవుపై వెళ్లావు. మీ తాతయ్యేమో నీకోసం వచ్చాడు.
సేవకుడు: ...!...?...
—ఎల్. రజని, నందికొట్కూర్

తమాయించుకున్న ఆమె "తేకపోతే మానేయండి. తెల్లారితే కాఫీ అని దేవురించేది మీరే. అంతేగాని అనవసరంగా మావాళ్ళని ఆడిపోసుకోకండి. ఇకమీదట వాళ్ళని రావొద్దనిరాసేస్తానులెండి'' అంది అలా అంటున్నపుడామె కళ్ళల్లో అప్పుడే కన్నీళ్ళు ఊరిపోయాయి.

నెమ్మదిగాఉండే భార్య అలా అనేసరికి ఒక్కసారిగా మరింతకోపం వచ్చింది.

"ఏంటే ఊరికే అరుస్తున్నావ్. అయినా నిన్ననుకుని ఏం లాభంలే. నిన్ను చేసుకున్నాను చూడూ. అందుకు నా బుద్ధి తక్కువకి నన్ను అనుకోవాలి'' అంటూ లెంపలేసుకునే వాడిలా బుగ్గలమీద అరచేత్తో కొట్టుకున్నాడు. ఆమాటకి బాధపడినామె ఏమీ చేయలేక కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ.

"అవునులెండి. నన్ను చేసుకోడం బుద్ధీతక్కువెందుకు కాదూ? ఇప్పుడు నాలో అందమా? చందమా? మొహం మొత్తింది. ఈ పెళ్ళాం మరెందుకు బాగుంటుంది. అంత



"అరె రాముడు ! ఈసారి మా "మిరప", "పత్తి" పంటలు బాగా పండాయిరా ! ఈ దెబ్బతో నీ అప్పు నయాపైసాతో సహా తీర్చేస్తా''
"పండాయిసరే !" కోతలెప్పుడు మరి !
"ఇప్పుడు కోస్తున్నవి అవే కదా !"
—ఎస్. అశోక్, సత్తుపల్లి

బాగులేకపోతే ఎవర్తినో చూసుకుంటేసరి'' అంది. లేనిపోని అపోహలు పెంచుకుని.

అ మాటవిన్న సారథి "ఛి... ఛీ... వెధవ సంత, ఎక్కడా సుఖం లేదు. ఇంతకంటే ఎక్కడికైనా పోతేనయం'' అంటూ విసురుగా లేచి వీధిలో కెళ్ళిపోయాడు. అతడి భార్య మాత్రం అలా ఏడుస్తూనే ఉంది.

ఆమె అలా ఎంతసేపుందోగాని అంతవరకూ వీధిలో ఆడుకుంటున్న అయిదేళ్ళ కొడుకు ఆదిత్య పరుగున లోపలికొచ్చి చుట్టేసాడు. ఆమె ఏ స్థితిలో ఉందో తెలుసుకోలేని ఆ పసివాడు తన సహజ ధోరణిలో.

"అమ్మా! ఆకలేస్తోంది. ఏమైనా పెట్టమ్మా'' అన్నాడు గారాలుపోతూ ఎప్పుడూ అడగ్గానే ఏదో ఒకటిచ్చే తల్లి ఇప్పుడేమిస్తుందా? అని ఊహించుకుంటున్నాడు. కాని ఆ పిల్లాడి ఊహల్ని తారుమారు చేస్తూ ఒక్కసారి విసురుగా ఆమె తోసేసరికి అల్లంతదూరంలో పడ్డాడు. ఎందుకలా జరిగిందో తెలీక బిక్కమొహం వేసినవాడు వెంటనే ఏడుపందుకున్నాడు. అదేదీ పట్టించుకోని ఆమె.

"వెధవ! ఆకలిగొట్టు వెధవ. ఎప్పుడూ తిండి, తిండి అంటూ తిండి ధ్యాస తప్ప మరేం ఉండదు. ఎలాపుట్టేసాడో బకాసురుడి పుట్టుక'' అంటూ మరి రెండు అంటించింది. దాంతో ఆధిత్యకి మరింత దుఃఖం పెరిగింది.

అమ్మకొట్టిందన్న దానికంటే తనడిగిన చిన్న మాటకి అంతలాకొట్టి రాద్ధాంతం చెయ్యడంతో బాధగా ఉంది. కానీ ఏమీ చెయ్యలేని అసహాయుడు. తనవయసువాళ్ళైతే ఏం చేసేవావాడో. కాని అమ్మతనకంటే పెద్దది. అందుకే ఇంకా అక్కడ ఉంటే ఏం జరుగుతుందోననే భయంతో ఏడుస్తూనే లేచాడు బయటికెళ్ళడానికి అడుగులో అడుగువేసుకుంటూ వీధిలోని వెళుతున్న ఆధిత్యకి తమ్ముడు నిద్రపోతున్న వుయ్యాల అడ్డువచ్చింది. అసలే ఉడుకుమోతుతనంతో వున్నవాడికి అవుయ్యాల అడ్డురావడంతో కోపంగా మారింది దుఃఖం.

అంతలోనే మెరుపులాటి ఆలోచన వచ్చింది. తన కసి తీర్చుకునే అవకాశం వచ్చిందనిపించింది వాడికి. అందుకే అడ్డువచ్చిన ఊయలను పట్టుకుని సత్తువ తీరా లాగి "నన్నెందుకు కొట్టాలి?...'' అంటూ విసురుగా గోడకేసి తోసేసి వీధిలోకి పారిపోయాడు. ఆ విసురుకు గోడకి తలగుద్దుకుందా చంటిపాప. దాంతో ఊయల్లోని ఆ పసికందు బాధతో కేర్... కేర్.. మని ఏడవటం మొదలెట్టింది.

ఆ ఏడుపులో ఎన్నో అర్థాలు, ఎంతో ఆవేదన. అదే నేటి సమాజంలోని బలహీనుడి ఆవేదన.

బలవంతుడు బలహీనుడి మీద ప్రతాపం చూపిస్తే ఏమీ చేయలేని బడుగు వేదన.